SAT - M U_SAT - M U.qxd 03-12-2023 02:04 AM Page 1

మార్పు కోసం ...

# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

విలేకరులు కావలెను

హైదరాబాద్, అమరావతి
కేంద్రాలుగా
నడుపబడుతున్న
మరో ఉదయం
(అక్రిడేషన్ కలిగి ఉన్న)
తెలుగు దినపత్రికకు తెలంగాణ
ఆంధ్ర ప్రదేశ్ లలోని అన్ని జిల్లాలకు
ఇన్చార్జులు, నియోజకవర్గం మండలాలకు
విలేకరులు కావలెను

మరిన్ని వివరాలకు సంపాదించండి
సెల్:9154842842

ప్రచురణ : హైదరాబాద్, ఖమ్మం, అమరావతి, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి/ చీఫ్ ఎడిటర్ : జి. శ్రీధర్ /సంపుటి :5 సంచిక 131/ 03 ఆదివారం, డిసెంబర్ 2023 పేజీలు: 4/వెల రూ5/-

# నేడే ఓట్ల లెక్కింపు



2 లో

- 8గంటలకు కౌంటింగ్ ప్రారంభం
- కౌంటింగ్ కేంద్రాల వద్ద భారీ భద్రత
- 10కల్లా తొలి ఫలితం వెలువడే ఛాన్స్
- భారీగా భద్రాతా ఏర్పాట్లు చేసిన ఇసి

నేడు ఎన్నికల ఫలితాలు❷
పిసిసి చీఫ్ రేవంత్ ఇంటివద్ద భారీగా

## అభ్యర్థులు ఎట్టి పరిస్థితుల్లోనూ కౌంటింగ్ కేంద్రాలు దాటి బయటికి రావొద్దు: రాహుల్ గాంధీ



-తెలంగాణలో ఓట్ల లెక్కింపు
-తెలంగాణ కాంగ్రెస్ నేతలతో రాహుల్ గాంధీ వర్చువల్ సమావేశం
-కాంగ్రెస్ అభ్యర్థులకు దిశానిర్దేశం
-ఇబ్బందులు ఉంటే రాష్ట్ర నాయకత్వానికి చెప్పాలని సూచన

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ రేపు జరగనున్న నేపథ్యంలో సర్వత్రా తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఎగ్జిట్ పోల్స్ కాంగ్రెస్ దే విజయం అంటుండగా, గతంలోనూ ఎగ్జిట్ పోల్స్ ఇలాగే చెప్పాయని బీఆర్ఎస్ అంటోంది. ఈ నేపథ్యంలో, ఫలితాల సరళిపై ఆసక్తి పెరిగింది. రేపు ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణ నేతలతో వర్చువల్ గా భేటీ అయ్యారు. అభ్యర్థులు ఎట్టి పరిస్థితుల్లోనూ కౌంటింగ్ కేంద్రాలు దాటి బయటికి రావొద్దని స్పష్టం చేశారు. ఏఐసీసీ పరిశీలకులు కూడా కౌంటింగ్ కేంద్రాల వద్దే ఉండాలని సూచించారు. ఏదైనా ఇబ్బంది వస్తే వెంటనే పార్టీ రాష్ట్ర నాయకత్వానికి సమాచారం అందించాలని నిర్దేశించారు. కౌంటింగ్ నేపథ్యంలో, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ కూడా ఈ రాత్రికి హైదరాబాద్ చేరుకోనున్నారు. హెూటల్ తాజ్ కృష్ణ నుంచి ఆయన కౌంటింగ్ సరళిని పర్యవేక్షించనున్నారు.

## కేసీఆర్‌కు వైఎస్ షర్మిల వెరైటీ గిఫ్ట్..

### బైబై కేసీఆర్ అంటూ..సూట్‌కేసు

హైదరాబాద్,డిసెంబర్2(మరో ఉదయం):





తెలంగాణలో ఆదివారం ఎన్నికల ఫలితాలు వెల్లడికానున్నాయి. గెలుపు తమదే అంటే తమదే అంటూ అన్ని పార్టీలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. ఈ క్రమంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు వైఎస్సార్టీపీ అధినేత్రి వైఎస్ షర్మిలారెడ్డి వెరైటీ గిఫ్ట్ పంపించారు. బైబై కేసీఆర్ అంటూ కేసీఆర్‌కు సూట్ కేసును గిఫ్ట్‌గా పంపించారు. సందర్భంగా షర్మిల మాట్లాడుతూ.. బైబై కేసీఆర్..కేసీఆర్ సూట్ కేసు పట్టుకుని సర్దుకునే టైం వచ్చింది. కేసీఆర్ గారు ప్యాక్ అప్ చేసుకోండి. బైబై కేసీఆర్ అంటూ వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ పాలనకు ఎండ్ కార్డ్ పడబోతుందన్నారు. కేసీఆర్ ప్యాక్ అప్ చేసుకునే టైం వచ్చిందని... ఆయనకు ఒక గిఫ్ట్ ఇస్తున్నామని అన్నారు. కర్నాటక ఎన్నికల్లో 71 మంది పదివేల మెజార్టీతో గెలిచారు. పదివేల మెజార్టీ అయినా కూడా ముఖ్యం కాబట్టి.. తాము పోటీ చేసి ఒకవేల 5,000 ఓట్లు చీల్చినా తేడా వస్తుందని.. కేసీఆర్‌ను ఓడించాలని కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చామని అన్నారు. ఇన్నాళ్లు బీజేపీ, బీఆర్ఎస్ కలిసే ఉన్నారని తెలంగాణ ప్రజలకు అర్థం అయ్యిందన్నారు. కేసీఆర్ అవినీతి మీద బీజేపీ ఒక్క యాక్షన్ కూడా తీసుకోలేదని విమర్శించారు. వీళ్లిద్దరు తోడుదొంగలు అయి కలిసే ఉన్నారని ఆరోపించారు. 'కేసీఆర్‌కు మించిన కరెప్ట్ పొలిటీషియన్ లేరని అమిత్ షా చెప్పారు. ఆయన ఏ స్కీం లు చేసినా అవినీతే అని మోదీ చెప్పారు... మీరు మీరు కలిసి లేకపోతే మేం ఎంక్వేరీ వేయాలని కోరినా ఒక్క యాక్షన్ కూడా ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్, బీజేపీ రెండు పార్టీలు ఒకటి కాకపోతే ఈ ఎన్నికల్లో మద్దతు ఇవ్వకుండా ఉండాలన్నారు. దీన్ని రిఫరాండంగా తీసుకోవాలి తప్ప ఎమ్మెల్యేలను కొనుగోలు చేయొద్దని అన్నారు. 2014, 2018లో 45 మందిని కేసీఆర్ కొన్నారని.. కేసీఆర్ కొన్న ఎమ్మెల్యేలు 40, ఎమ్మెల్సీ 4, ఎంపీ 1 రిని కొన్నారని తెలిపారు. ఇది మళ్లీ రిపీట్ కాకూడదని.. బ్యాక్ డోర్ పాలిటిక్స్ చేసి అధికారంలోకి వచ్చే విధంగా చేయకూడదని కేసీఆర్‌ను తాము డిమాండ్ చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీలో క్రెడిబిలిటీ ఉన్న వాళ్లు చాలా మంది ఉన్నారని చెప్పారు. ప్రభుత్వం మారాలని.. ఎవరు ముఖ్యమంత్రికావాలన్నది కాంగ్రెస్ పార్టీ నిర్ణయిస్తుందని వైఎస్ షర్మిలారెడ్డి చెప్పుకొచ్చారు.

## 2024లో టిడిపి, జనసేన కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం

అమరావతి,డిసెంబర్2(మరో ఉదయం):

2024లో తెలుగుదేశం - జనసేన పార్టీలు కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. శనివారం జనసేన పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర విభజన జరిగిన సమయంలో అత్యంత ప్రతికూల పరిస్థితుల్లో పార్టీ పెట్టానని తెలిపారు. తాను పార్టీని నడపలేనని చాలామంది అన్నారు. 2019 నుంచి ఇతర పార్టీల నుంచి నాయకులను తీసుకుంటే .. ఇప్పుడు ఇండిపెండెంట్‌గా పోటీ చేసే వాళ్లమని కానీ ఇతర పార్టీల నుంచి నేను నాయకులను తీసుకోలేదని తెల్చిచెప్పారు.



మిగతా 2 లో

## సాగర్ జలవివాదాల పరిష్కారనికి చర్యలు

### 6న ఇరు రాష్ట్రాల అధికారులతో జలశక్తిశాఖ చర్చలు

న్యూఢిల్లీ,డిసెంబర్2(మరో ఉదయం):

తెలుగు రాష్ట్రాలమధ్య నెలకొన్న నాగార్జున సాగర్ ప్రాజెక్టు జలాల వివాదాన్ని పరిష్కరించేందుకు కేంద్ర జల శక్తిశాఖ సిద్ధమైంది. ఇందులో భాగంగా డిసెంబర్ 6 న నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల నిర్వహణపై ఏపీ, తెలంగాణ రాష్ట్రాల సిఎస్ లు, ఇతర అధికారులతో కేంద్ర జల శక్తిశాఖ వీడియో కన్ఫరెన్స్ నిర్వహించనుంది. కృష్ణా జలాల పంపకంపై నెలకొన్న వివాదానికి పరిష్కారించడంతోపాటు.. నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులను కృష్ణానది నీటి యాజమాన్య బోర్డు ద్వారా నిర్వహణ అంశాలపై చర్చించనుంది. ఈ అంశాలపై డిసెంబర్ 2వ తేదీ శనివారం ఉదయం కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ నేతృత్వంలో వీడియో కాన్ఫరెన్స్ జరిగింది. అయితే, ఈరోజు సమావేశానికి హాజరు కాలేనని.. 5వ తేదీకి సమావేశాన్ని మార్చాలని తెలంగాణ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి కోరారు. దీంతో ఇరు రాష్ట్రాల అధికారులతో ఈనెల 6 వ తేదీన కేంద్ర జల శక్తిశాఖ వీడియో సమావేశం నిర్వహించనుంది. అప్పటివరకు సమస్య పరిష్కారం అయ్యే వరకూ ఇరు రాష్ట్రాలు పూర్తి సంయవనం పాటించాలని దేబశ్రీ ముఖర్జీ చెప్పారు. అలాగే, నీటి విడుదలకు సంబంధించి ఏపీ ఇచ్చిన ఇండెంటుపై ఈనెల 4వ తేదీ సోమవారం కృష్ణా నది యాజమాన్య బోర్డు సమావేశం కానుందని.. ఆ తర్వాత నీటి విడుదలపై నిర్ణయం తీసుకోవాలని దేబశ్రీ ముఖర్జీ, కేఆర్ఎంబి ఛైర్మన్ శివనందన్ ను ఆదేశించారు. అప్పటి వరకూ నాగార్జున సాగర్ కుడి కాలువ నుండి నీటి విడుదలను ఆపాలని కేంద్ర జలశాఖ కోరింది.

## డిసెంబర్ 4 నుంచి పార్లమెంట్.. సభ ముందుకు ఏడు బిల్లులు..!

ఈ నెల 4 నుంచి 22 వరకు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు జరుగనున్నాయి. ఈ సమావేశాల్లో ఏడు బిల్లులను ప్రవేశపెట్టాలని కేంద్రం యోచిస్తున్నట్లు తెలుస్తున్నది. బిల్లుల్లో జమ్మూ కశ్మీర్ పునర్వ్యవస్థీకరణ (సవరణ) బిల్లు-2023, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రభుత్వ (సవరణ) బిల్లు, జాతీయ రాజధాని ప్రాంతం ఢిల్లీ చట్టాలు (ప్రత్యేక నిబంధనలు) రెండవ (సవరణ) బిల్లుతో పాటు మరికొన్ని బిల్లులు ఉన్నట్లు తెలుస్తున్నది. జమ్మూ కాశ్మీర్, పుదుచ్చేరి కేంద్ర పాలిత ప్రాంతాల శాసనసభల్లో

మిగతా 2 లో

## కాంగ్రెస్ లో సీఎం ఎవరు?

- ప్లాన్ బి గా కర్ణాటక పార్ములా!
- పదేళ్ల తరువాత అధికారాన్ని వదులుకోకూడదు.
- బట్టికి కలిసి వస్తున్న పరిస్థితులు.
- దళిత ముఖ్యమంత్రి హామీ నెరవెరానుందా?



2 లో

## దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలి: మాయావతి

లక్నో: డిసెంబర్2(మరో ఉదయం):

దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాలని బీఎస్పీ అధ్యక్షురాలు మాయావతి డిమాండ్ చేశారు. ఇవాళ కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ఆల్ పార్టీ మీటింగ్‌లో ఆమె ఈ డిమాండ్ చేశారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల నేపథ్యంలో ఈ మీటింగ్‌ను నిర్వహించారు. కుల గణన కోసం దేశంలోని అన్ని దిక్కుల నుంచి డిమాండ్ వస్తున్నట్లు ఆమె తెలిపారు. కుల గణన డిమాండ్‌తో బీజేపీ నిద్రలేని రాత్రులు గడుపుతోందని విమర్శించారు. జాతీయ స్థాయిలో సరైన పద్ధతిలో కుల గణన చేపట్టాలని, ప్రజలకు అందాల్సిన హక్కుల్ని అందేలా చూడాలని మాయావతి డిమాండ్ చేశారు. శీతాకాల పార్లమెంట్ సమావేశాలు డిసెంబర్ 4వ తేదీన ప్రారంభంకానున్నాయి. డిసెంబర్ 22వ తేదీ వరకు 15 సిట్టింగ్స్ ఉంటాయి.



## కౌంటింగ్ కేంద్రాల వద్ద భారీ భద్రత

### అవాంఛనీయ ఘటనలు జరక్కుండా చర్యలు అధికారులకు ఆదేశాలు ఇచ్చిన డిజిపి



2 లో

## భారీ మెజార్టీతో విజయం సాధిస్తున్నా బిజెపి నేత బండి సంజయ్ ధీమా

కరీంనగర్,డిసెంబర్2(మరో ఉదయం):



కరీంనగర్‌లో భారీ మెజారిటీతో విజయం సాధించబోతున్నామని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్‌కుమార్ అన్నారు. ఎన్నికల్లో అధికార పార్టీ అనేకఅడ్డంకులు సృష్టించినా తట్టుకుని కాషా జెండాపట్టుకుని తెగించి కొట్లాడిన కార్యకర్తలే నిజమైన హీరోలన్నారు. మంత్రి గంగుల కమలాకర్ ఓటమి ఖాయమని అన్నారు. కరీంనగర్‌లో ప్రశాంత వాతావరణ నెలకొల్పి అందరికీ స్ఫూర్తిగా నిలుపుతామన్నారు. పేదల ఇళ్లను కబ్జా చేసే వారిపై, భూకబ్జాదారుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామన్నారు. కరీంనగర్ ఓటర్లపై తనకు నమ్మకం, విశ్వాసం ఉందన్నారు. ఎన్నికల్లో సహకరించిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ, కార్యకర్తలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కరీంనగర్‌లో ఓడిపోతామనే అక్రోశంతో అధికార పార్టీ నేతలు వ్యవహరించారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మెజారిటీ సీట్లు సాధిస్తామన్నారు. ఫలితాలు వెలువడ్డాక ఎమ్మెల్యేల అభిప్రాయాలు పరిగనణలోకి తీసుకుని జాతీయ నాయకత్వం నిర్ణయం తీసుకుంటుందన్నారు.

## తెలంగాణ ఉద్యోగులకు శుభవార్త

### డిఏ చెల్లింపునకు ఇసి అనుమతి

హైదరాబాద్,డిసెంబర్2 (మరో ఉదయం):

తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త. డీఏ చెల్లించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం అనుమతి ఇచ్చింది. ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగులకు మూడు డీఏలు పెండింగ్ లో ఉన్నాయి. అయితే ఒక డీఏ విడుదలకు అనుమతి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఈసీని కోరింది. దీనిపై తెలంగాణ ప్రభుత్వం, ఈసీ మధ్య చర్చలు జరిగాయి. డీఏ చెల్లింపు ఆలస్యమైందని చెప్పగా ఒక డీఏ విడుదలకు ఎలాంటి అభ్యంతరం లేదని ఈసీ చెప్పడంతో ప్రభుత్వ ఉద్యోగులకు త్వరలో ఒక డీఏ చెల్లించనున్నారు. గతంలో డీఏల చెల్లింపు విధానంపై ఈసీ ఆరా తీసింది.

SAT - M U_SAT - M U.qxd 03-12-2023 02:04 AM Page 2



మార్పు కోసం ...
మరో ఉదయం
TELUGU DAILY & NEWS CHANNEL

# సంపాదకీయం

## హంగ్ వస్తే అవస్థలే !

తెలంగాణ రాజకీయాలు ఊహించని మలుపులు తిరుగుతున్నాయి. పోలింగ్ పూర్తయ్యింది...ఇక కౌంటింగ్ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇవిఎలంను స్ట్రాంగ్ రూమ్‌లకు పంపి పటిష్టి భద్రతా ఏర్పాట్లు చేశారు. మరోవైపు ఎగ్జిట్ పోల్స్ ఫలితాలతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. దాదాపు అన్ని ఎగ్జిట్ పోల్స్ కాంగ్రెస్ పార్టీకి ఎక్కువ సీట్లు వస్తాయని ప్రకటించడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. గ్రామాల్లో పార్టీ శ్రేణులు సంబరాల్లో మునిగిపోయారు. కానీ కొన్ని సర్వే సంస్థలు కొన్ని హంగ్ ను అంచనా వేస్తున్నాయి. హంగ్ రావాలని కూడా కొందరు కోరుకుంటున్నారు. మంత్రి కెటిఆర్ కూడా ఈ సర్వేలను కొట్టి పారేశారు. తుదివిజయం తమదేనని, మళ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. అందుకే ఫలితాలు ఎలా వస్తే ఎలా స్పందించాలన్న దానిపై ముందు గానే అన్ని రాజకీయ పార్టీలు ప్లాన్రెడీ చేసుకుంటాయి. అదీ తేడా కొడితే ఏం చేయాలన్న దానిపై ప్లాన్ డీ చేసుకున్నాయి. ఎన్నికల కౌంటింగ్ తర్వాత హంగ్ వస్తే.. ప్రతిష్టంభన ఏర్పడే అవకాశం లేదు. ఓ రెండు పార్టీలు కలిసి ఖచ్చితంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాయి. ఆ రెండు పార్టీలు ఏమిటన్నది ఇప్పుడు కీలకం. బీఆర్ఎస్ పార్టీ ఏ జాతీయ పార్టీతో కలుస్తుందన్నదే చర్చనీయాంశం. ఎందుకంటే రెండు జాతీయ పార్టీలు కలవవు. బీఆర్ఎస్‌తో ఓ జాతీయ పార్టీ మాత్రమే కలవాల్సి ఉంటుంది. బిజెపిలో కూడా హంగ్ వస్తుందన్న ఆశలు ఉన్నాయి. హంగ్ వస్తే తమదే విజయం అన్న ధీమాలో బిఆర్ఎస్ ఉంది. ఎన్నికలకు ముందు నుంచే బిజెపి, బిఆర్ఎస్, ఐఎఐఎం అవగాహనతో ఉన్నాయన్న ప్రచారం ఉంది. తెలంగాణ అసెంబ్లీలో మొత్తం 119 సీట్లు ఉన్నాయి. సాధారణ మెజార్టీ రావాలంటే 60 అసెంబ్లీ స్థానాలు సాధించాల్సి ఉంటుంది. ఈ విషయంలో భారత రాష్ట్ర సమితికి ప్రత్యేకమైన అడ్వాంటేజ్ ఉంది. ఆ పార్టీకి 60 సీట్ల అక్కర్లేదు. 50 సీట్లు వచ్చినా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలుగుతుంది. ఎందుకంటే.. మజ్లిస్ పార్టీ బీఆర్ఎస్‌కు ఏకపక్షంగా మద్దతు పలుకుతుంది. అలాగే బిజెపి కూడా పరోక్ష లేదా ప్రత్యక్ష మద్దతుగా సిద్దంగా ఉంది.రెండు పార్టీల మధ్య ఆ అవగాహన ఉంటుంది. ఎలా చూసినా మజ్లిస్‌కు ఆరు నుంచి ఏడు స్థానాలు ఖాయం. నాంపల్లి సిట్టింగ్ స్థానంలో కాంగ్రెస్ గట్టి పోటీ ఇస్తోంది. అక్కడ ఫలితం తారుమారైతే ఆరు స్థానాలు ఖాయం. బీఆర్ఎస్‌కు తగ్గే సీట్లు ఈ వీటితో సరిపోతే పంచాయతీనే ఉండదు. రెండు జాతీయ పార్టీలు తెలంగాణలో మరోసారి అధికారానికి దూరం అవుతాయి. అంటే హంగ్ వస్తే బీఆర్ఎస్ - మజ్లిస్ కలిసేందుకు మొదటి చాయిస్ ఉంది. మొదటికి బీఆర్ఎస్ కనీసం 50 సీట్లు సాధించాల్సి ఉంటుంది. మెజార్టీ ఎగ్జిట్ పోల్స్ బీఆర్ఎస్ కు ఇన్ని స్థానాలు ఇవ్వడం లేదు. మజ్లిస్ మద్దతు కూడా సరిపోనంత తక్కువగా బీఆర్ఎస్‌కు సీట్లు వస్తే.. ఆ పార్టీకి అధికారంలోకి వచ్చే అవకాశం లేదు. ఒకవేళ బిఆర్ఎస్‌కు 45 సీట్లు వచ్చినా బిజెపికి కనీసం 15 సీట్లు వస్తే ప్రభుత్వం ఏర్పాటుకు అవకాశం ఉంటుంది. బీజేపీ పార్టీలతో చర్చలు జరపడానికి అవకాశం ఉంది. మజ్లిస్ ను పూర్తిగా పక్కన పెట్టేస్తే.. బీజేపీకి అంత కన్నా ఎక్కువ సీట్లు వచ్చి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలిగితే ఆ రెండు పార్టీలు కలిసే చాన్స్ ఉంటుంది ఎందుకంటే.. బీజేపీ బీఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వకుండా ఉండలేదు. కాంగ్రెస్‌ను అడ్డుకునేందుకు తమవంతు ప్రయత్నం చేస్తుంది. దానికి తగ్గట్లుగా రాజకీయాలు చేయడంలో బీజేపీ రాటుదేలిపోయింది.ప్రభుత్వ ఏర్పాటుకు తమపై ఆధారపడే అన్ని సీట్లు సాధించాలని పార్టీ నేతలకు ఎన్నికలకు ముందే దిశానిర్దేశం చేశారని ఇప్పటికే వినిపిస్తోంది. పార్టీ పూర్తి స్థాయిలో మెజార్టీ సాధించడం కష్టమైన పరిస్థితుల్లో బీజేపీ అదే వ్యూహాన్ని అమలు చేసిందని చెబుతున్నారు. ఎన్నికల ఫలితాల మందు రాజకీయాలకు.. ఎన్నికల ఫలితాల రాజకీయాలకు సంబంధం ఉండదు. అప్పటి రాజకీయాలు అప్పటివే. బీఆర్ఎస్, బీజేపీ పొత్తుల్ని ఎవరూ కాదనలేరు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేంత మెజార్టీ రాకపోతే కాంగ్రెస్ ఏం చేస్తుందన్నది కూడా ప్రశ్నే. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేంత మెజార్ట రాకపోతే కాంగ్రెస్ పార్టీకి ప్లాన్ ఉందో లేదో స్పష్టత లేదు. అయితే ఇదే పరిస్తితి కాంగ్రెస్‌కు వచ్చినా ఎఐఎం కూడా సిద్దంగా ఉంటుంది. ఎఐఎం కూడా ఇలాంటి పరిస్థితి రావాలనే కోరుకుంటోంది. గతంలో అసెంబ్లీలో అక్బరుద్దీన్ ఇలాంటి ప్రకటన చేసిన సందర్భం ఉంది. నిజానికి తెలంగాణ ఎన్నికలు ఇతర పార్టీల కంటే.. కాంగ్రెస్ కు అతి పెద్ద సవాల్. కాంగ్రెస్ మెజార్టీ మార్క్ ను తెచ్చుకుంటే... ఏ సమస్యా ఉండదు. ఓ సారి కాంగ్రెస్ సీఎం ప్రమాణస్వీకారం చేస్తే.. ప్రభుత్వాన్ని కాపాడుకోవడానికి ఏం చేయాలో అది చేస్తారు. గతంలో కేసీఆర్ చూపించిన దారిలోనే వెళ్లవచ్చు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే.. ఆ ప్రభుత్వానికి మజ్లిస్ మద్దతు తెలుపుతుంది. అందులో సందేహం లేదు. కానీ ప్రభుత్వం ఏర్పాటుకు సీట్లు తగ్గితే కాంగ్రెస్ ఏంచేస్తుందన్నది చర్చగా మారింది. తొలుత బొటాబొటీగా 60 సీట్లు వచ్చినా కాంగ్రెస్ అధికారం ఏర్పాటు చేయడం ఖాయం. లేకుంటే మజ్లిస్ మద్దతు ఇచ్చేంత సీట్లు రావాలి. ఒక వేళ అధికారంలో భాగం పంచుకోకపోతే గెలిచిన ఎమ్మెల్యేలు కాంగ్రెస్ వెంట ఉంటారని గ్యారెంటీ ఉంటుంది. అప్పుడు బిఆర్ఎస్‌లో గెలిచినా, బిజెపిలో గెలిచినా గోడదుంకడం ఖాయం. తెలంగాణ ఫలితాల్లో హంగ్ అంటూ వస్తే అసలు పరీక్ష కాంగ్రెస్ పార్టీకే ఎదురవుతుంది. పదేళ్లుగా అధికారానికి దూరంగా ఉన్నపార్టీకి ఎమ్మెల్యేల్ని కాపాడుకోవడం పెద్ద సమస్య అవుతుంది. మరో ఐదేళ్లు ప్రతిపక్షంలో పోరాడటం సమస్యగా మారుతుంది. అలాగని బీఆర్ఎస్ పార్టీ కూడా ఎమ్మెల్యేలను కాపాడుకోవడం కష్టమే. ఒక వేళ మజ్లిస్ తో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలిగిగే సీట్లు తెచ్చుకున్నా... అది ముళ్లబాటే అవుతుంది. అందుకే పూర్తి మెజార్టీ రావాలని కాంగ్రెస్ కోరుకుంటోంది.

మొదటిపేజీ తరువాయి

# నేడే ఓట్ల లెక్కింపు

హైదరాబాద్,డిసెంబర్2 (మరో ఉదయం):

తెలంగాణ వ్యాప్తంగా నేడు జరిగే కౌంటింగ్‌కు భారీగా ఏర్పాట్లు చేశారు. ఫలితాలను ఎప్పటికప్పుడు ప్రకటించేలా విస్తృతంగా ఏర్పాట్లు జరిగాయి. ఎన్నికల సంఘం ఆదేశాలతో పోలీసులు భారీగా మొహరించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జర్కుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు. 49 కౌంటింగ్ కేంద్రాల్లో భారీ భద్రత చోటు చేసుకుంది. 119 నియోజకవర్గాల వారిగా కౌంటింగ్‌కు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం 10గంటల కల్లా తొలి ఫలితం వచ్చేస్తుందని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ తెలిపారు. కౌంటింగ్ కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. మరోవైపు తెలంగాణ ఎన్నికల ఫలితాలపై రాష్ట్ర ప్రజలంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఏ పార్టీ అధికారంలోకి వస్తుందో తెలుసుకోవాలని ఆతృత పడుతున్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రత, సీసీ కెమెరాలతో పర్యవేక్షణ నిర్వహించనున్నారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలో 29 కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. కౌంటింగ్ కేంద్రాల వద్ద పోలీసుల ఆంక్షలు, 144 సెక్షన్ అమలు చేశారు. కౌంటింగ్ సందర్భంగా రోడ్లపై ర్యాలీలు, టపాసులు కాల్చడం, ఊరేగింపులపై నిషేధం విధించడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా నేడు మద్యం దుకాణాలు బంద్ చేశారు. ఉదయం 5గంటలకే కౌంటింగ్ కేంద్రాలకు అధికారులు, సిబ్బంది చేరుకోనున్నారు. లెక్కింపునకు ముందు గంటపాటు ఉద్యోగులకు దిశ నిర్దేశర చేయడం జరిగింది. ఆర్వో ధృవీకరించిన తర్వాత 20 నిమిషాల్లో ఒక్కో రౌండ్ ఫలితం వెలువడనుంది. వేగంగా ఫలితాలు ఇచ్చేందుకు ప్రత్యేక సాఫ్ట్ వేర్ ఏర్పాటు చేయడం జరిగింది. స్ట్రాంగ్ రూముల వద్ద 40 కేంద్ర కంపెనీల బలగాలతో భద్రత పెంపొందించనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 2,290 మంది అభ్యర్థుల భవితవ్యం తేలనుంది. మొత్తం 1766 టేబుల్స్ ఏర్పాటు చేయడం జరిగింది.ఆదివారం ఉదయం 8గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభకానుండగా... ఫలితాల కోసం ఏర్పాట్లు కూడా జరిగాయి. గురువారం రాత్రే ఈవీఎంలను పార్టీ ఏజెంట్ల సమక్షంలోనే స్ట్రాంరూంలకు తరలించారు. ఈవీఎంలు భద్రపరిచిన గదుల దగ్గరకు ఎవరినీ అనుమతించడం లేదు. స్టాం÷-రగ్ రూంల దగ్గర సీసీ కెమెరాల పర్యవేక్షణ ఉంది. డీసీపీ స్థాయి అధికారి ఇద్దరు సీఐలు, నలుగులు ఎస్ఐలతో పాటు కేంద్ర బలగాలు స్టాం÷-రగ్ రూముల దగ్గర పహారా కాస్తున్నాయి. మొత్తం 40 కంపెనీల కేంద్ర బలగాలు ఈవీఎంల దగ్గర బందోబస్తు విధుల్లో ఉంచారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమయ్యే వరకు రాష్ట్రంలో 144 సెక్షన్ అమల్లోనే ఉంటుంది. తెలంగాణ ఎన్నికల కౌంటింగ్‌కు పకడ్బంధీ ఏర్పాటు చేసినట్టు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 49 కేంద్రాలు ఏర్పాటు చేశారు. వీటిలో హైదరాబాద్ నగరంలో అత్యధికంగా 14 లెక్కింపు కేంద్రాలు పెట్టారు. ఖైరతాబాద్, జూబ్లీహిల్స్ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో చేపడుతున్నారు. మిగిలిన 13 నియోజకవర్గాలకు విడిగా కేంద్రాలు ఏర్పాటు చేశారు. అలాగే... రంగారెడ్డి జిల్లాలో నాలుగు, మిగిలిన జిల్లాల్లో ఒక్కోటి చొప్పున ఓట్ల లెక్కింపు కేంద్రాలను సిద్ధం చేశారు అధికారులు. కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేశామన్నారు. కౌంటింగ్ కోసం మొత్తం 17వందల 66 టేబుల్స్ ఏర్పాటు చేశారు. జీహెచ్ఎంసీ పరిధిలో 500 పోలింగ్ కేంద్రాల కంటే ఎక్కువగా ఉన్న ఆరు నియోజకవర్గాల్లో 28 టేబుల్స్, మిగిలిన నియోజకవర్గాల్లో 14 చొప్పున ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ప్రతి కౌంటింగ్ టేబుల్ వద్ద నలుగురు ఎన్నికల సిబ్బంది ఉండనున్నారు. ఒక్కో టేబుల్ దగ్గర మైక్రో అబ్జర్వర్, ఒక కౌంటింగ్ సూపర్ వైజర్, ఇద్దరు అసిస్టెంట్లను కేటాయించారు. చిన్న నియోజకవర్గంలో ఉదయం 10గంటలకల్లా ఫలితం వెలువడే అవకాశం ఉంది. ఇక, పోస్టల్ బ్యాలెట్‌ల లెక్కింపు కోసం ప్రత్యేకంగా 500 ఓట్లకు ఒక టేబుల్ చొప్పున ఏర్పాటు చేస్తున్నామన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు కూడా సమాంతరంగా జరుగుతుందని చెప్పారు వికాస్‌రాజ్. లక్షా 80వేల మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్నార న్నారు. తెలంగాణ ఎన్నికల బరిలో 2వేల 290 మంది అభ్యర్థులు ఉండగా... వీరిలో 221 మంది మహిళలు, ఒకరు ట్రాన్స్‌జెండర్. తెలంగాణలో మొత్తం 71.06 శాతం పోలింగ్ జరిగిందన్నారు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్. మునుగోడులో అత్యధికంగా 91.5 శాతం పోలింగ్ నమోదు కాగా.. యాకుత్‌పురాలో అత్యల్పంగా 39.6శాతం పోలింగ్ నమోదైనట్లు వికాస్ తెలిపారు. గత ఎన్నికలతో పోలిస్తే మూడు శాతం పోలింగ్ తగ్గిందని చెప్పారు. రాష్ట్రంలో ఎక్కడా రీపోలింగ్‌కు అవకాశం లేదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో 79 నియోజకవర్గాల్లో 75శాతం కంటే ఎక్కువ పోలింగ్ నమోది. స్ట్రాంగ్ రూంలకు అన్ని రకాలుగా భద్రత చర్యలు తీసుకున్నామని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని వెల్లడించారు. 49 ప్రాంతాల్లో లెక్కింపు కేంద్రాలు ఉన్నాయని వివరించారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేశారు. ప్రతి కౌంటింగ్ టేబుల్ వద్ద నలుగురు ఎన్నికల సిబ్బంది ఉంటారని వెల్లడించారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా 1.80 లక్షల మంది ఎన్నికల సిబ్బంది ఓటు హక్కు వినియోగించుకున్నారని పేర్కొన్నారు. కూకట్‌పల్లి, ఉప్పల్, మల్కాజ్‌గిరి, పఠాన చెరువు, నియోజకవర్గాల్లో పోలింగ్ కేంద్రాలు 400 పైగా ఉండటంతో ఇక్కడ మాత్రం 20 టేబుల్స్ ఏర్పాటు చేశారు. రాజేంద్రనగర్, ఎల్బీనగర్, శేర్‌లింగంపల్లి, మహేశ్వరం, మేడ్చల్ నియోజకవర్గాల్లో 500 పైగా పోలింగ్ కేంద్రాలుండటంతో 28 టేబుల్స్ ఏర్పాటు చేయడం జరిగింది.రేపు జరుగనున్న కౌంటింగ్ ఏర్పాట్లపై సీపీలు, ఎస్పీలతో డీజీపీ అంజనీ కుమార్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.

# కాంగ్రెస్ లో సీఎం ఎవరు?

హైదరాబాద్: డిసెంబర్2(మరో ఉదయం):

తెలంగాణ ముఖ్య మంత్రి పదవి ఎవరికి ఇప్పుడు తెలంగాణ వ్యాప్తంగా ఇదే చర్చ.తెలంగాణ రాష్ట్రం లో నేడు జరిగే ఓట్ల లెక్కిపు లో కాంగ్రెస్ పార్టీకి 60కు పైగా స్థానాలు గెలిస్తే ముఖ్యమంత్రి పదవి ఎవరిని వరించనుంది.పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డికే దక్కుతుందని అందరు భావిస్తున్నారు.కానీ అధిష్ఠానం మదిలో ఏముంది అనేది మాత్రం అంతు చిక్కడం లేదని పార్టీ ముఖ్య నేతలు చర్చించుకుంటున్నారు.దాదాపు అన్నీ సర్వేలు కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ స్థానాలు వస్తాయని అంచనా వేశాయి.ఒకవేళ అదే జరిగితే రేవంత్ రెడ్డీ కి వ్యతరేకంగా ఓ వర్గం అప్పుడే పావులు కదుపుతున్నట్లు పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఓ వైపు ముఖ్య మంత్రి ఎవరికి ఇస్తారు అనేది అధిష్ఠానం నిర్ణయం అని చెబుతూనే మరో వైపు రేవంత్ కు చెక్ పెట్టేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు.ఇలాంటి క్లిష్టపరిస్థితుల్లో కాంగ్రెస్ అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుంది. ఈ సమస్య ను ఎలా పరిష్కరిస్తుంది. అయితే కర్ణాటక పార్ములా సైతం అధిష్ఠానం ప్లాన్ బి గా సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తుంది.రేవంత్ ను ముఖ్య మంత్రి చేసేందుకు సీనియర్ లు అడ్డుపడితే లోక్ సభ ఎన్నికల వరకు ప్లాన్ బి అమలు చేసి మల్లు బట్టి విక్రమార్కను సీఎం ను చేసి రేవంత్ రెడ్డీనికి ఉప ముఖ్య మంత్రి పదవి ఇచ్చేందుకు రేవంత్ రెడ్డి ని ఒప్పించే విధంగా అధిష్ఠానం ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇలాంటి పరిస్థితిలో తెలంగాణ లో కెసిఆర్ ఇచ్చిన దళిత ముఖ్య మంత్రి హామీని కాంగ్రెస్ తిర్చినట్లు ఉంటుంది.రాబోయే ల్సోభ ఎన్నికల్లో ప్రయోజనం పొందే అవకశం ఉంటుందని పలువురు రాహుల్ గాంధీకి వివరించినట్లు తెలుస్తోంది.లేకపోతే అన్నీ సవ్యంగా ఉంటే రేవంత్ రెడ్డికే ముఖ్య మంత్రి పదవి ఇవ్వనున్నట్లు పార్టీ నిర్ణయం తీసుకునే అవకాశం సైతం ఉంది.తెలంగాణ ప్రజలు రేవంత్ రెడ్డినే సీఎం కావాలని కోరుకుంటున్నారు అనే అంశం అధిష్ఠానం గుర్తించింది. పదేళ్ల తరువాత వస్తున్న అధికారాన్ని గ్రూప్ తగాదలతో వదులుకోవద్దు అని మల్లగుల్లాలు పడుతున్నారు. ఏ మాత్రం ఎమ్మెల్యే ల్లో చీలిక వచ్చిన కెసిఆర్ కు ప్రయోజనం కలుగుతుందని ఇప్పటికే పార్టీ ముఖ్య నాయకులకు అధిష్ఠానం సూచించినట్లు తెలుస్తుంది.ఒకవేళ కాంగ్రెస్ పార్టీకి మ్యాజిక్ పిగర్ రాకుంటే హాంగ్ వచ్చే అవకాశం ఉంటుంది.అలాంటి సందర్భాల్లో ఎక్కువ సీట్లు వచ్చిన పార్టీ నీ ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ అహ్వానించే అవకాశం ఉంది.

మొదటిపేజీ తరువాయి

# కౌంటింగ్ కేంద్రాల వద్ద భారీ భద్రత

## అవాంఛనీయ ఘటనలు జరక్కుండా చర్యలు

## అధికారులకు ఆదేశాలు ఇచ్చిన డిజిపి

హైదరాబాద్,డిసెంబర్2(మరో ఉదయం):

తెలంగాణ వ్యాప్తంగా ఆదివారం జరగనున్న ఓట్ల కౌంటింగ్ భద్రతపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామని తెలంగాణ రాష్ట్ర డీజీపీ అంజనీ కుమార్ తెలిపారు. ఓట్ల లెక్కింపు సందర్భంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని పోలీసు అధికారులను ఆదేశించారు. కౌంటింగ్ సెంటర్లలో ఫలితాలు వస్తున్న సమయంలో, కౌంటింగ్ సెంటర్ బయట కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రౌండ్ల వారీగా వస్తున్న వివరాలను బట్టి కౌంటింగ్ సెంటర్ బయట పోలీసు బందోబస్తును పై అధికారులు సమీక్షించాలని చెప్పారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల మధ్య ఎలాంటి ఘర్షణలు జరగాకుండా జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులకు వారి ఆస్తులకు కూడా భద్రత కల్పించామని చెప్పారు. గెలిచిన అభ్యర్థులు ర్యాలీ తీసే విషయంలో కూడా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఆ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా పోలీసులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని డీజీపీ అంజనీ కుమార్ సూచించారు. సీపీలు, ఎస్పీలతో డీజీపీ శనివారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తుపై సమీక్షించారు. లెక్కింపు కేంద్రాల వెలుపల పటిష్ఠ నిఘా పెట్టాలని, కేంద్రాల లోపల సైతం దృష్టి సారించాలని అంజనీ కుమార్ సూచించారు. చివరి రౌండ్లలో ఉత్కంఠగా ఉండే అవకాశం ఉంటుందని, ఆ సమయంలో మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. లెక్కింపు కేంద్రాల వద్ద ఎవరినీ గుమిగూడనివ్వొద్దని, పికెటింగ్ చేయడంతో పాటు అదనపు బలగాలను సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. గెలుపొందిన అభ్యర్థులు విజయోత్సవ ర్యాలీలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని, ప్రతీకారదాడులు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పోటీలో ఉన్న ప్రధాన పార్టీ అభ్యర్థులతో పోలీసు అధికారులు సమన్వయం చేసుకోవాలని, ఎవరు గెలుపొందిన పోలీసులకు సహకరించేలా వివరించాలని చెప్పారు. ఇప్పటి వరకు ఎలాంటి విఘాతం లేకుండా ఎన్నికల బందోబస్తు నిర్వహించామని, ఈ రెండు రోజులు మరింత అప్రమత్తంగా ఉండి, ఎలాంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని సీపీలు, ఎస్పీలను అంజనీ కుమార్ ఆదేశించారు.

# అంతిమ విజయం బిఆర్ఎస్‌దే

## కెసిఆర్ హ్యాట్రిక్ సిఎం: దాసోజు

హైదరాబాద్,డిసెంబర్2(మరో ఉదయం):

తెలంగాణలో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ధీమా వ్యక్తం చేశారు. మళ్లీ గెలుపు బిఆర్ఎస్‌దేనని, కెసిఆర్ సిఎం కాబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ముమ్మాటికీ 70 సీట్లకు పైగా బీఆర్ఎస్ యే గెలుస్తుందని.. మూడోవ సారి కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని అన్నారు. తెలంగాణ ప్రజలతో కేసీఆర్ ది పేగు బంధమని చెప్పుకొచ్చారు. ఎగ్జిట్ పోల్‌కు ఎగ్జాక్ట్ పోల్స్‌కు మధ్య చాల తేడా ఉంటుందన్నారు. కేసీఆర్ ప్రజల గుండెల్లో ఉన్నారన్నారు. కాంగ్రెస్ నేతలు లేఖి తనం చూపిస్తున్నారని విమర్శించారు. చిల్లర ప్రచారం చేస్తున్నారన్నారు. అధికారం లేకుండానే ఇంత లేఖి తనం చూపిస్తున్నారన్నారు. సంప్రదాయాలు తెలియకుండా క్యాబినెట్ మీటింగ్ గురించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కర్ణాటక నేతలకు తెలంగాణలో ఏం పని అని ప్రశ్నించారు. కర్ణాటక నేతలు గద్దల్లాగా వచ్చి పడుతున్నారని దాసోజు శ్రవణ్ విమర్శలు గుప్పించారు.

మొదటిపేజీ తరువాయి

# నేడు ఎన్నికల ఫలితాలు

## పిసిసి చీఫ్ రేవంత్ ఇంటివద్ద భారీగా భద్రత

హైదరాబాద్,డిసెంబర్2(మరో ఉదయం):

టీపీసీసీ అధినేత, మల్కాజ్‌గిరి ఎంపీ రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌లోని ఇంటి వద్ద భారీ భద్రత ఏర్పాటు చేశారు. మెజార్టీ ఎగ్జిట్ పోల్స్‌లో కాంగ్రెస్ పార్టీదే అధికారం అని తెలవడంతో రేవంత్‌రెడ్డి ఇంటి వద్ద పోలీసులు అధిక సంఖ్యలో మోహరించారు. గతంలో కంటే ఎక్కువగా పోలీసులను మోహరించారు. పోలింగ్ అంచనాలు కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా వస్తుండడంతో నాయకులు, కార్యకర్తలు రేవంత్‌రెడ్డి ఇంటికి భారీగా తరలివస్తున్నారు. కాంగ్రెస్ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిస్తే సీఎం అభ్యర్థి రేవంత్‌రెడ్డి అనే ప్రచారం జోరుగా జరుగుతోంది. దీంతో ఆయన నివాసానికి పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలి వచ్చే అవకాశం ఉందని తెలియడంతో ఇంటెలిజెన్స్ వర్గాల సమాచారం ఆధారంగా భద్రత పెంచినట్టు తెలుస్తోంది. మరోవైపు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం శ్రమించిన, సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలుపుతున్నాంటూ రేవంత్‌రెడ్డి ఎక్స్‌లో ట్వీట్ చేశారు. గడచిన పదేళ్లుగా అడుగడుగునా అణచివేతలు, దాడులు, కేసులకు భయపడకుండా కాంగ్రెస్ పార్టీ చేసిన పోరాటంలో మీరంతా ప్రజల పక్షాన నిటారుగా, నికార్సుగా నిలబడ్డారని కొనియాడారు. మీ కష్టం, శ్రమ వృథా కాలేదని తెలిపారు. తెలంగాణలో ప్రజాస్వామ్య పునరుద్ధరణలో మీ అందరి పాత్ర మరువలేనిదని.. ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు.

మొదటిపేజీ తరువాయి

# డిసెంబర్ 4 నుంచి పార్లమెంట్.. సభ ముందుకు ఏడు బిల్లులు..!

మహిళలకు రిజర్వేషన్లతో సెషన్స్‌లోనే ప్రభుత్వం సభలో ప్రవేశపెట్టే ఛాన్స్ ఉంది.నేషనల్ క్యాపిటల్ టెరిటరీ ఆఫ్ ఢిల్లీ లాస్ (ప్రత్యేక నిబంధనలు) రెండో (సవరణ) బిల్లును సైతం ప్రవేశపెట్టనున్నది. చట్టం చెల్లుబాటును 2026 డిసెంబర్ 31 వరకు పొడిగించాలని కోరింది. తాతాల్కిలిక పన్నుల సేకరణ బిల్లు-2023, కేంద్ర వస్తువులు-సేవల పన్నులు (రెండో సవరణ) బిల్లు, సెంట్రల్ యూనివర్సిటీ (సవరణ) బిల్లు, తెలంగాణలో సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ, బాయిలర్స్ బిల్లు సైతం పార్లమెంట్ ముందుకు తీసుకురానున్నట్లు తెలుస్తున్నది. వీటితో పాటు ఐపీసీ, సీఆర్‌పీసీ, ఎవిడెన్స్ యాక్ట్‌లను ఆమోదం కోసం పార్లమెంట్ ముందుకు తీసుకు వచ్చే ఛాన్స్ కనిపిస్తుంది. ప్రస్తుతం పెండింగ్‌లో 37 బిల్లు ఉండగా.. 12 వరకు చర్చించనున్నట్లు సమాచారం. ప్రెస్ అండ్ రిజిస్ట్రేషన్ ఆఫ్ పీరియాడికల్స్ బిల్లుపై చర్చించనున్నట్లు తెలుస్తున్నది. అయితే, ఈ బిల్లులోని కొన్ని నిబంధనలను ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా 'కఠోరమైంది'గా పేర్కొంది. ఆగస్టులో వర్షాకాల సమావేశాల సందర్భంగా రాజ్యసభలో ప్రవేశపెట్టగా.. మూజువాణి ఓటుతో ఆమోదించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్‌ల నియామకం.. వేతనం, తొలగింపుపై కేంద్రానికి నియంత్రణను ఇచ్చే ప్రధాన ఎన్నికల కమిషనర్ మరియు ఇతర ఎన్నికల కమిషనర్‌ల (నియామకం, సేవా నిబంధనలు మరియు పదవీకాలం) బిల్లుపై సైతం పార్లమెంట్‌లో చర్చకు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది.

మొదటిపేజీ తరువాయి

# ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2004 నుంచే దళిత సంఘాలు, బీసీల నాయకులతో తిరిగానని అన్నారు. తెలంగాణలో రెండు ఎన్నికలు గెలిచిన బీఆర్ఎస్ మూడో ఎన్నికలకు వచ్చేసరికి పరిస్థితి మారిపోయిందని చెప్పారు. వెనుకబడిన వర్గాలు నిర్ణయాత్మక శక్తిగా మారాలని పిలుపునిచ్చారు.కులాలకు కేటాయించి నిధులు అ కులాలకు వెళ్లడం లేదన్నారు. అధికారం చూడని వారికి అధికారం ఇవ్వడమే నిజమైన సాధికారత అని తెలిపారు. తాను ఒంటరి తనాన్ని అనుభవించానని అవమానాలు కూడా పడ్డానని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఇచ్చిన మాట నెలబెట్టుకోలేనేమో అని అనుక్షణం భయపడ్డానని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

# శ్రీ తుల్జభవాని మాతను దర్శించుకున్న పులిమామిడి రాజు

సంగారెడ్డి డిసెంబర్2(మరో ఉదయం):

ఈ రోజు మహారాష్ట్రలోని తుల్జపూర్ శ్రీ తుల్జాభవాని మాత అమ్మవారిని తన అనుచరంగళంతో కలిసి శనివారంనాడు దర్శించుకుని అమ్మవారికీ పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించిన గౌరవ శ్రీ %ూవీ=% ఫౌండేషన్ చైర్మన్ సంగారెడ్డి నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులిమామిడి రాజన్నగారు.తదనంతరం ఆలయ కమిటీ అర్చకులు వేదమాంత్రాల మధ్యన పూలమాల వేసి కానుకగా అమ్మవారి చిత్రపటం అందజేసి కచ్చితంగా మీరు ఎమ్మెల్యేగా గెలబోతున్నారని ఆ అమ్మవారి ఆసిస్సులు మీకు మెండుగా ఉన్నాయని ఆశీర్వదించడం జరిగింది.వారితో పాటు బీజేపీ నాయకులు కొత్లాపూర్ శ్రీనివాస్, కంది మల్లేశం, పవన్ ముదిరాజ్, %=ఖ%,రాకేష్ ప్రభాకర్, వెంకటేశం,అనంతయ్య నవీన్ హరీష్,సోము,శ్రీనన్న, తదితరులు దర్శించుకోవడం జరిగింది



# కామారెడ్డి అసెంబ్లీ అభ్యర్థుల గెలుపుపై బెట్టింగుల జోరు..

కామారెడ్డి డిసెంబర్2(మరో ఉదయం):

తెలంగాణ రాష్ట్రంలో. ప్రశాంతంగా నిర్వహించిన అసెంబ్లీ ఎన్నికలలో. రాష్ట్ర ప్రజలు. కామారెడ్డి నియోజకవర్గం అభ్యర్థులపై. అందరి కన్ను. కామారెడ్డి పైనే. చూస్తున్నారు. నియోజకవర్గంలో. ముఖ్యమంత్రి కేసీఆర్. రా రాష్ట్ర టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి. బిజెపి అభ్యర్థి. తాటిపల్లి వెంకటరమణ రెడ్డి లా పై. అందరి చూపు. పడింది. కామారెడ్డి నియోజకవర్గంలో. త్రిముక పోటీ నిలవడంతో. అందరి చూపు. రాష్ట్రంలోనే కాకుండా తెలుగు రాష్ట్రాల్లో కామారెడ్డి పై. గెలుపోటములపై. బిరుజు వేసుకొని. జోరుగా బెట్టింగ్లకు పాల్పడుతున్నారు. కామారెడ్డికి. ఎవరు గెలుస్తారు అని. సర్వేల ఆధారంగా. మండలాల. పోలింగ్ సర్వేన్ని బట్టి. భాజపా. అభ్యర్థి. విజయం సాధిస్తారని. సర్వేలు నిర్వహించి. బహిర్గతం కావడంతో. బెట్టింగులకు జోరు అందుకుంది. గెలుపోటములపై కాయ్ రాజా కాయ్. రాష్ట్రవ్యాప్తంగా బెట్టింగులు జరుపుకుంటున్నారు కామారెడ్డి చూపు పై. మూడో తేదీన జరిగే. ఎన్నికల కౌంటింగ్ పై. ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఒక విధంగా. బిజెపి అభ్యర్థి రమణారెడ్డి. కాంగ్రెస్ అభ్యర్థి. టి పి సి సి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి. పై. జోరుగా బెట్టింగులు జరుగుతున్నట్లు సమాచారం. మూడవ తేదీన జరిగే కౌంటింగ్ పై. రెండు రాష్ట్రాల ప్రజలు తో పాటు. ఆయా రాష్ట్రాల ప్రజలు. ఎన్నారైలు. ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మూడో తేదీన జరిగే తుది ఫలితం పై. బెట్టింగ్ రాయులు. ఆశలు పెట్టుకున్నారు. మొత్తానికి ఎవరి విజయం సాధిస్తారు అని ఆయా మీటింగ్ రాయల్లు టెన్షన్ వాతావరణంలో. ఉన్నారు.

# కామారెడ్డి లో కౌంటింగ్ ఏర్పాట్లపై పూర్తి ఏర్పాట్లు.

కామారెడ్డి డిసెంబర్ 2.

తెలంగాణ సమాజం

కామారెడ్డి,శాసనసభ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఏర్పాట్లలో భాగంగా కౌంటింగ్ సిబ్బంది రెండవ విడత యాద్రుచ్ఛికరణ (ర్యాండమైజెషన్) ప్రక్రియను ఎన్నికల పరిశీలకుల సమక్షంలో పూర్తి చేశామని జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్ తెలిపారు. శనివారం కలెక్టరెట్ లోని ఎన్.ఐ.సి హాల్ లో కౌంటింగ్ పరిశీలకులు చిఫంగ్ ఆర్థర్ వర్చుయో, జగదీశ్, అభయ్ నందకుమార్ కరగుట్కర్ సమక్షంలో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ సెకండ్ ర్యాండమైజెషన్ ప్రక్రియ నిర్వహించారు. జిల్లాలోని మూడు శాసభసభ నియోజకవర్గాల పరిధిలో పోలింగ్ పూర్తయిన మీదట కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఈ.వీ.ఎంలను ఓట్ల లెక్కింపు కోసం కామారెడ్డి లోని ఎ. ఏం. సి. గోదాం లో ఏర్పాటు చేసిన నిజామాబాద్ జిల్లా కౌంటింగ్ కేంద్రాలకు తరలించి సాయుధ బలగాల పహారా నడుమ స్ట్రాంగ్ రూమ్ లలో భద్రపరిచా మన్నారు. ఓట్ల లెక్కింపు కోసం 75, మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 54 మంది కౌంటింగ్ అసిస్టెంట్లు, 62 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించామని, రిజర్వు సిబ్బందిని సైతం అందుబాటులో ఉంచామన్నారు.వీరికి ఇప్పటికే పలు విడతలుగా మాస్టర్ ట్రైనర్స్ చే కౌంటింగ్ నిర్వహణపై శిక్షణ ఇచ్చామన్నారు.అనంతరం కౌంటింగ్ కేంద్రాలలో ఏర్పాట్లను కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ సింధు శర్మలు పరిశీలించి పోలీసు సిబ్బందికి, కౌంటింగ్ సిబ్బందికి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల సంఘం ఆదేశాలకు కౌంటింగ్ కు ఒక్కో టేబుల్ కు ఒక్కో సూక్ష్మ పరిశీలకు లు, కౌంటింగ్ సూపరవైజర్,కౌంటింగ్ అసిస్టెంట్ చొప్పున ఏర్పాటు చేశామన్నారు. ప్రతి నియోజకవర్గానికి ఓట్ల లెక్కింపుకై 14 టేబుళ్ల చొప్పున ఏర్పాటు చేస్తూ, 18 నుండి 20 రౌండ్ల వారీగా కౌంటింగ్ నిర్వహించేలా పకడ్బందీ చర్యలు తీసుకున్నామని అన్నారు. ప్రతి టేబుల్ వద్ద సిసికెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుకై కామారెడ్డి నియోజక వర్గంలో 4 టేబుళ్ళు, జుక్కల్, ఎల్లారెడ్డి నియోజక వర్గాలలో రెండు టేబుళ్ల చొప్పున ఏర్పాటు చేశామన్నారు. ఈ సందర్భగా కౌంటింగ్ నిర్వహణపై ఓట్ల లెక్కింపు సిబ్బందికి ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమంలో పలు సూచనలు చేశారు. కాగా, మూడవ విడత కౌంటింగ్ సిబ్బంది రాండమైజేషన్ ప్రక్రియ ఆదివారం ఉదయం 5.00 గంటలకు రిటర్నింగ్ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహిస్టారని కలెక్టర్ తెలిపారు. ఆ జాబితాను అనుసరిస్తూ కౌంటింగ్ సిబ్బందిని ఆయా టేబుళ్లకు ఓట్ల లెక్కింపు కోసం కేటాయిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారులు మను చౌదరి, శ్రీనివాస్ రెడ్డి, మన్నరు ప్రభాకెట్, సిపిఒ రాజారామ్, రఘునందన్, దయానంద్, సతీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# దివ్యాంగుల డిమాండ్ల సాధనకు కార్యాచరణ సమావేశం

## - భవిష్యత్ కార్యాచరణ పై చర్చిద్దాం

కామారెడ్డి డిసెంబర్2(మరో ఉదయం):




దివ్యాంగుల డిమాండ్ల సాధన కోసం కార్యాచరణాన్ని ప్రకటించేందుకు ఏర్పాటు చేసే సమావేశానికి దివ్యాంగుల అందరూ హాజరు కావాలని విజ్ఞాన్ వికలాంగుల సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు చిప్ప దుర్గాప్రసాద్ అన్నారు. శనివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల (రేపు) డిసెంబర్ -3 ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం వేడుకలు నిర్వహిస్తున్న సందర్భంగా దివ్యాంగులందరు, తెలంగాణ సాధన కోసంఅమరులైన కానిస్టేబుల్ కిష్టయ్య విగ్రహం నిజాంసాగర్ చౌరస్తా దగ్గర హాజరు కావాలని కోరుతూ మన పూర్తి డిమాండ్ల సాధనకు కార్యాచరణ సమావేశం ఉంటుందన్నారు. భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన మన సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుకుందాం.రాష్ట్రంలో రాజకీయ పార్టీలు ఇప్పటివరకు గుర్తించని దివ్యంగుల దినోత్సవఎన్ని, ఎన్నికల కమిషన్ ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం రోజున కౌంటింగ్ జరపడం అందరికి కనువిప్పు కలిగించే విషయం అన్నారు.అలాగే తెలంగాణ ఉద్యమంలో తొలి అమరులైన శ్రీకాంత్ చారి వర్ధంతి సందర్భంగా మనందరం 5 నిఎులు మౌనం పాటించి వారి ఆత్మ శాంతికి నివాళులు అర్పించే కార్యక్రమం ఉంటుందని, కావున దివ్యాంగులందరూ హాజరు కావాలని ఆశిస్తున్నాను అన్నారు. ఈకార్యక్రమంలో సబ్ కమిటీ డైరెక్టర్ గాడి నర్సింలు పాల్గొన్నారు.

# ఆటలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

కామారెడ్డి డిసెంబర్2(మరో ఉదయం):

ఆటలు ఆడడం వల్ల మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని కామారెడ్డి మండల వైస్ ఎంపీపీ ఉరుదొండ నరేష్ కుమార్ అన్నారు. శనివారం తిమ్మక్ పల్లి గ్రామంలో యూత్ సభ్యులకు కామారెడ్డి మండల వైస్ ఎంపీపీ ఉరుదొండ నరేష్ కుమార్ క్రికెట్ కిట్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు ఆటలు ఆడటం వల్ల శరీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం, జీవితంలో ఏదైనా సాధించవచ్చునని నమ్మకం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జ్ఞానేశ్వర్, ఉపసర్పంచ్ ప్రశాంత్, యూత్ సభ్యులు నగేష్, సందీప్, శేఖర్, దశరథ్, మణికంఠ, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.



# విజయోత్సవాలపై నిషేధం: నర్సంపేట డివిజన్ పోలీసులు

డిసెంబర్2(మరో ఉదయం):

నర్సంపేట ప్రతినిధి



ఎన్నికల విజయోత్సవ ర్యాలీలు, వేడుకలపై నిషేధం ఉందని, ఆయా పార్టీల నాయకులు సహకరించాలని నర్సంపేట ఏసీపీ తిరుమల్ ప్రకటనలో తెలిపారు. ఎన్నికల కోడ్, 144 సెక్షన్ ఉన్నందున నర్సంపేట నియోజకవర్గంలో ప్రజలు గమనించాలని తెలిపారు. బాణసంచా కాల్చరాదని, డీజే సౌండ్స్, సాంస్కృతిక కార్యక్రమాలు, గుంపులుగా తిరగడం, బైక్ ర్యాలీలు చేయొద్దన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని ఏసీపీ హెచ్చరించారు

# ఎన్నికల కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాటు, డిసెంబర్ 3న విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ డాక్టర్.వినీత్.జి.

భద్రాద్రి కొత్తగూడెం , డిసెంబర్2(మరో ఉదయం):



డిసెంబర్ 3,2023 న తెలంగాణ రాష్ట్ర సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను చేసినట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్.జి అన్నారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మూడంచెల భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఎన్నికల నియమావళి ప్రకారం సభలు,సమావేశాలు,విజయోత్సవ ర్యాలీలు నిర్వహించకూడదని తెలిపారు.నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.స్ట్రాంగ్ రూంల వద్ద పటిష్ట భద్రత ఉంటుందని అన్నారు.ఓట్ల లెక్కింపు కేంద్రమైన పాల్వంచ అనుబోస్ కళాశాల పరిసర ప్రాంతాలను డాగ్స్ స్క్వాడ్,బాంబుస్క్వాడ్ తో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.అభ్యర్థులు,ఏజెంట్లు లెక్కింపునకు హాజరు అయ్యే అధికారులు నిషేధిత వస్తువుల అయిన అగ్గిపెట్టెలు,లైటర్,ఇంక్ బాటల్స్,పేలుడుకు కారణమయ్యే ఎలాంటి వస్తువులను లెక్కింపు కేంద్రాల్లోకి తీసుకురాకూడదని తెలిపారు.తనిఖీలు చేసే పోలీసుసిబ్బందికి సహకరించాలని కోరారు.ఎలక్షన్ కమిషన్ ద్వారా జారీ చేయబడిన గుర్తింపు కార్డులు ఉన్న వారిని మాత్రమే లెక్కింపు కేంద్రంలోకి అనుమతి ఉంటుంది అన్నారు.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని అన్నారు.

# విజయోత్సవ ర్యాలీకి అనుమతి తప్పనిసరి.....

భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్2

(మరో ఉదయం):



విజయోత్సవ ర్యాలీకి అనుమతి తీసుకోవాలని చుంచుపల్లి మండల పరిధిలోని రెండవ టౌన్ హౌస్ ఆఫీసర్ రమేష్ కుమార్ మీడియాకు విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపారు స్టేషన్ పరిధిలోగల ప్రజలకు మరియు వివిధ పార్టీల కార్యక ర్తలకు తెలియజేయునది ఏమనగా, కొత్తగూడెం అసెంబ్లీ కి జరిగిన ఎన్నికలలో భాగంగా నేడు ఉదయం నుండి ఎన్నికల లెక్కింపు కార్యక్రమం జరుగుతున్నది కావున ఎటువంటి విజయోత్సవ ర్యాలీ, డీజేలు పెట్టి బైక్ ర్యాలీలు చేయడం, బాణాసంచాలు కాల్చడం, ప్రజలు ఒకే చోట గుమ్మిగూడటం చట్టరీత్యా నేరం ఈనెల 5వ తేదీ వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంది మరియు 144 సెక్షన్ అమల్లో ఉందని ప్రజలకు తెలియజేస్తున్నాము.. కావున ప్రజలు పోలీస్ శాఖ వారికి సహకరించవలసిందిగా కోరుచున్నాము. మద్యం అమ్మకాలపై కూడా నిషేధం విధించారు. ఆదివారం ఉదయం 6 గంటల నుంచి సోమవారం ఉదయం 6 గంటల వరకూ ఈ ఆంక్షలు అమల్లో ఉంటాయి. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్ట పరమైన కఠిన చర్యలు తీసు తీసుకుంటామన్నారు.

# ఉరేసుకొని ఒకరి ఆత్మహత్య

చెన్నారావుపేట డిసెంబర్2(మరో ఉదయం):

ఊరి వేసుకుని ఒకరు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని బోజేర్వు గ్రామంలో శనివారం వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం ఇదే గ్రామానికి చెందిన రాధారపు గౌరయ్య (70) ఇతని భార్య వెంకటమ్మ గత 12 సంవత్సరాల క్రితం చనిపోయింది. ఇతడికి ఏడాది క్రితం కంటి ఆపరేషన్ జరిగింది. అప్పటి నుంచి ఆరోగ్యం సహకరించడం లేదు. దీంతో మనస్థాపానికి గురైన గౌరయ్య శుక్రవారం సాయంత్రం వేళలో తన వ్యవసాయ బావి వద్దకు వెళ్లి చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. శనివారం ఉదయం కుటుంబ సభ్యులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నర్సంపేటకు తరలించారు. మృతుడికి కుమారుడు యాకయ్య, ఇద్దరు కూతుళు యాక లక్ష్మి, స్వరూపలు ఉన్నారు. మృతుడి కుమారుడు యాకయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తోట మహేందర్ తెలిపారు.



# ఎన్ టి ఆర్ కాలనీ లో ఆంజనేయ స్వామి గుడి పునర్నిర్మాణం కార్యక్రమం

జవహర్ నగర్, డిసెంబర్2(మరో ఉదయం):

జవహర్ నగర్ కార్పొరేషన్ మూడోవ డివిజన్ ఎన్ టి ఆర్ నగర్ కాలనీ లో గల ఆంజనేయ స్వామి గుడి పునర్నిర్మాణం చేపట్టారు. అందుకు ఎన్ టి ఆర్ కాలనీ వాసులు మరియు కాలనీ పెద్దలు విరాళాల సేకరణ చేసి గుడి పునర్నిర్మాణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా మూడోవ డివిజన్ కార్పొరేటర్ బల్లి రోజా శ్రీనివాస్ విచ్చేసి పూజలో పాల్గొని అనంతరం కొబ్బరి కాయ కొట్టారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు శగంటి వెంకటేష్, మల్లేష్ గుప్త, కటకం శ్రీనివాస్, సోమయ్య గౌడ్ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రేటర్‌పై బిజెపి భారీ ఆశలు
## కనీసం 6 సీట్లు గెలుస్తామన్న ధీమా
## మొత్తంగా 20కి తగ్గవని అంటున్న నేతలు

హైదరాబాద్,డిసెంబర్2(మరో ఉదయం):

నేడు ఫలితాలు వెలువడనున్న తరుణంలో అసెంబ్లీలో స్థానాలపై బిజెపి భారీగానే ఆశలు పెట్టుకుంది. కనీసం 20 సీట్లకు తగ్గక పోవచ్చని నమ్మకంగా చెబుతున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని, బిసి సిఎం అవుతాడని చెప్పినా.. 20 మాత్రం వస్తాయని అంటున్నారు. ప్రధానంగా హైదరాబాద్‌పై భారీగా ఆశలు పెట్టుకున్నారు. మొత్తంగా ఆదివారం ఇవిఎంలు లెక్కిస్తే ఎన్ని వస్తాయో తెలియగలదు. పోలింగ్ అనంతరం ఓటింగ్ సరళిని బట్టి గ్రేటర్‌లో ఆరు స్థానాలపై బీజేపీ అగ్రనేతలు ఆశలు పెట్టుకున్నారు. త్రిముఖ పోటీలో తమ అభ్యర్థులదే పై చేయి అవుతుందని అంచనా వేస్తున్నారు.బీజేపీకి హైదరాబాద్ ప్రతిష్ఠాత్మకం. 2014లో ఐదు స్థానాల్లో ఆ పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు. 2018లో ఒకే స్థానంతో బీజేపీ సరిపెట్టుకుంది. ప్రస్తుతం కౌంటింగ్ ప్రారంభం కానుండడంతో ఫలితాలపై ఆ పార్టీ నేతలు లెక్కల్లో మునిగిపోయారు. ఈ ఫలితాల ప్రభావం పార్లమెంట్ ఎన్నికలపై ఉంటుందని అభిప్రాయపడుతున్నారు. గోషామహల్ నుంచి రాజాసింగ్, రాజేంద్రనగర్ నుంచి తోకల శ్రీనివాస్‌రెడ్డి, మహేశ్వరం నుంచి అందెల శ్రీరాములు యాదవ్, అంబర్‌పేట నుంచి కృష్ణాయాదవ్, శేరిలింగంపల్లి నుంచి రవికుమార్ యాదవ్, కుత్బుల్లాపూర్ నుంచి కూన శ్రీశైలంగౌడ్ విజయం సాధిస్తారని బీజేపీ నేతలు చెబుతున్నారు. ఒకవేళ ఇందులో ప్రతికూల ఫలితం వచ్చినా గ్రేటర్‌లోని మిగతా ప్రాంతాల్లో విజయం వరిస్తుందని ధీమాగా ఉన్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు, ఓటింగ్ సరళి, త్రిముఖ పోటీ తమకు కలిసొస్తుందని పలువురు అభ్యర్థులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. గ్రేటర్‌లోని కొన్ని నియోజకవర్గాల్లో రెండో స్థానంలో ఉంటామని, లేకపోతే అక్కడ గెలిచినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. ఖైరతాబాద్, కంటోన్మెంట్, మలక్‌పేట, ఉప్పల్, ఎల్బీనగర్, యాకుత్‌పురా నియోజక వర్గాల్లో పార్టీ అభ్యర్థులు గట్టి పోటీ ఇచ్చారని, ఇక్కడ రెండో స్థానంలో నిలిచే అవకాశాలున్నాయని భావిస్తున్నారు. ఇందులోని ఒకటి, రెండు స్థానాల్లో గ్టటెక్కే అవకాశాలు కనిపిస్తున్నాయని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. యాకుత్‌పురాలో ఈ సారి పోలింగ్ శాతం తగ్గిందని, ఇది ప్రత్యర్థులకు మైనస్ అయి తమకు లాభిస్తుందని భావిస్తున్నారు. అయితే ఎన్ని సీట్లు వస్తాయన్నది ఆదివారం నాటి ఫలితాలను బట్టి తేలనుంది.

SAT - M U_SAT - M U.qxd 03-12-2023 02:04 AM Page 4






## సిల్క్ స్మిత జీవితంపై

# మరో సినిమా


### ది అన్‌టోల్డ్ స్టోరీ పేరుతో తాజాగా చిత్రనిర్మాణం

గ్లామర్ డాల్‌గా వెండితెరపై ఓ వెలుగు వెలిగారు సిల్క్‌స్మిత అలనాటి స్టార్ హీరోలతో ఎన్నో ఐటెమ్ సాంగ్స్‌లో నటించారు. పలు చిత్రాల్లో కీలక పాత్రలు పోషించారు. వృత్తిపరంగానూ, వైవాహిక జీవితంలోనూ చేదు సంఘటనలు ఎదుర్కొన్న ఆమె 1996 సెప్టెంబర్ 23న ఆత్మహత్య చేసుకున్నారు. జీవితంలో ఎన్ని సవాళ్లను ఎదుర్కొన్నారు. చివరకు వాటిని తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఆమె జీవితం ఆధారంగా బాలీవుడ్‌లో 'డర్టీ పిక్చర్' తెరకెక్కింది. సిల్క్‌స్మితగా విద్యాబాలన్ నటించారు. ఇప్పుడు మరోసారి సిల్క్ జీవిత కథ తెరపై కనిపించనుంది. చంద్రికా రవి ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. జయరామ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. 'సిల్క్ స్మిత.. ది అన్‌టోల్డ్ స్టోరీ' పేరుతో ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. శనివారం సిల్క్ స్మిత జయంతిని పురస్కరించుకుని చిత్రబృందం తాజాగా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది. ఇందులో చంద్రిక.. సేమ్ స్మితలాగే కనిపించారు. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కు తోన్న ఈ చిత్రం ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది. వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది. చంద్రికా రవి 'వీర సింహారెడ్డి' చిత్రంలో ఓ స్పెషల్ సాంగ్‌లో కనిపించి మెప్పించారు.




## ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్ నుంచి ఒలే ఒలే పాపాయి'సాంగ్ విడుదల

టాలీవుడ్ హీరో నితిన్ నటిస్తున్న తాజా చిత్రం 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్'యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వస్తున్న ఈ మూవీలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోండగా.. సీనియర్ హీరో రాజశేఖర్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇక షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా డిసెంబరు 8న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలో మేకర్స్ ప్రమోషన్స్ మొదలుపెట్టారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదల చేసిన టీజర్ ట్రైలర్‌లు అభిమానులను ఇంప్రెస్ చేస్తున్నాయి. ఇదిలా ఉంటే.. తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ మాస్ సాంగ్ వదిలారు.ఈ మూవీ నుంచి 'ఒలే ఒలే పాపాయి' అంటూ సాగే మాస్ ప్రోమోను మేకర్స్ విడుదల చేశారు. ఈ పాటను రామ్ మిర్యాల, ప్రియ ఆలపించగా.. హ్యారిస్ జయరాజ్ సంగీతం అందించాడు. జానీ మాస్టర్ డ్యాన్స్ కొరియోగ్రఫీ చేశారు. ఇక ఈ పాటకు సంబంధించి ఫుల్ సాంగ్‌ను డిసెంబర్ 4న విడుదల చేయనున్నారు. కామెడీ యాక్షన్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది. యాంగ్రీ యంగ్ మ్యాన్ డాక్టర్ రాజశేఖర్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఈ చిత్రాన్ని నితిన్ హోం బ్యానర్ శ్రేష్ఠ్ మూవీస్‌పై సుధాకర్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఈ మూవీలో నితిన్ స్మగ్లర్‌గా కనిపించనున్నట్టు సమాచారం.




# శ్రీలీల ఇప్పుడు ఓ బిజీ స్టార్

## ఆమె టైమ్ ఇస్తే చాలనకుంటున్నాం

## నటుడు నితిన్ సంచలన వ్యాఖ్యలు



శ్రీలీల ఇప్పుడు టాలీవుడ్ లో ఒక సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది, దానికితోడు ఆమె వరస సినిమాలు ఒప్పుకుంటోంది. అందువలన ఆమె చాలా బిజీ అయిపోవటమే కాకుండా, ఒక సినిమాకి ఒకరోజు కాదు, కొన్ని గంటలు కేటాయిస్తే అదే పెద్ద విషయం అన్నట్టుగా అయిపోయింది. ఇదే విషయాన్నీ నటుడు నితిన్ కూడా చెపుతున్నాడు. నితిన్, శ్రీలీల జంటగా 'ఎక్స్‌ట్రా-ఆర్డినరీ మ్యాన్' సినిమా డిసెంబర్ 8న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. వక్కంతం వంశిదీనికి దర్శకుడు, నితిన్ తండ్రి సుధాకర్ రెడ్డి నిర్మాత. శ్రీలీలతో చేస్తున్నప్పుడు మీకు ఎంటువంటి ఛాలెంజ్ ఎదురైంది అని నితిన్ ని అడిగితే, అతని సమాధానం అందరికీ నవ్వు తెప్పించింది. ఆమె మా సినిమాకి ఎన్ని గంటలు కేటాయిస్తుంది, షూటింగ్ కి ఎప్పుడు వస్తుంది అనేదే పెద్ద ఛాలెంజ్ అని సమాధానం చెప్పాడు నితిన్. 'ఆమె డేట్స్ ఇస్తే చాలు అదే మాకు ఛాలెంజ్. ఒకవేళ డేట్స్ ఇచ్చినా ఎన్నిగంటలు ఇస్తుంది రెండు గంటలా, మూడు గంటలా, ఒకవేళ రెండు గంటలు మాత్రమే మా షూటింగ్ కి కేటాయిస్తుంది అని తెలిస్తే, ఆ రెండు గంటలకి సరిపడా ఎటువంటి సన్నివేశాలు రాసుకోవాలి, దానికి ఎలా ప్రిపేర్ అవ్వాలి అన్నదే మా ఛాలెంజ్,' అని నితిన్ సెటైరికల్ గా చెప్పాడు. ఆమె డాన్సులు చాలా బాగా చేసిందని, అందుకోసం తాను కూడా బాగా డాన్సులు చెయ్యాల్సి వచ్చిందని చెప్పాడు నితిన్. 'ఆమె డాన్సులకి నేను మ్యాచ్ అయ్యేట్టు చెయ్యాలి అంటే నేను కూడా కొంచెం ప్రిపేర్ అవ్వాలి కదా, లేదంటే ఏంటి నితిన్ డాన్సుల్లో వెనక పడ్డాడు అని మీరే అంటారు, అందుకని ఆమె డాన్సులకి మ్యాచ్ అయ్యేట్టు నేను కూడా డాన్సులు చేసాను,' అని చెప్పారు నితిన్. మరి శ్రీలీల డేట్స్ అంత ఇబ్బందిగా వుండి, ఆమె దొరకడమే కష్టం అనుకున్నప్పుడు ఆమెనే మళ్ళీ నితిన్ తదుపరి సినిమాలో కూడా పెట్టుకున్నారు ఎందుకు? ఆ సినిమాలో ముందు రష్మిక అనుకున్నారు, కానీ ఆమె తేదీలు ఇవ్వడం కష్టం అయిందని, శ్రీలీలని పెట్టుకున్నారు, ఈమె కూడా చాలా బిజీ అయిపోయింది అంటున్నారు కదా, అన్నదానికి నితిన్ సమాధానం వింటే షాక్ అవుతారు. 'అప్పుడు మా 'ఎక్స్‌ట్రా-ఆర్డినరీ మ్యాన్' దర్శకుడుకి కూడా చెప్పాము, వినలేదు, అనుభవించాం, అలాగే నా రాబోయే సినిమా దర్శకుడు వెంకీ కి కూడా చెప్పాము, అతను కూడా వినిపించుకోలేదు, మేము అనుభవించిన బాధ అతను కూడా అనుభవిస్తే అప్పుడు తెలుస్తుంది,' అని నితిన్ సమాధాం ఇచ్చి, అందరినీ నవ్వించాడు.




## కలెక్షన్లలో దూసుకుపోతున్న యానిమల్

రణ్‌బీర్ కపూర్ నటించిన యానిమల్ చిత్రం భారీ అంచనాల మధ్య శుక్రవారం విడుదలైంది. సినిమా నిడివి, వయొలెన్స్ ఎక్కువ ఉండడంతో ఓ వర్గం ప్రేక్షకుల నుంచి కాస్త మిశ్రమ స్పందన వచ్చినా కలెక్షన్ల పరంగా బాక్సాఫీస్ దగ్గర దుమ్ముదులిపేస్తోంది. అడ్వాన్స్ బుకింగ్స్‌తోనే సత్తా చూపిన ఈ చిత్రం ఫస్ట్ డే కలెక్షన్లలోనూ సత్తా చాటింది. ఢిల్లీలో 1318 షోలు పడగా 79 శాతం ఆక్యుపెన్సీతో నడిచింది. ఢిల్లీలో 1040 షోలు, హైదరాబాద్‌లో 316 షోలు 82 శాతం ఆక్యుపెన్సీ, తమిళంలో 88 షోలు 30 శాతం ఆక్యుపెన్సీతో తొలిరోజు ముగిసింది. దేశవ్యాప్తంగా హిందీలో 54.78 కోట్లు, దక్షిణాదిలో రూ.9.05 కోట్లు వసూళ్లు రాబట్టగా మొత్తంగా చూస్తే తొలి రోజు ఈ చిత్రం 63.80 కోట్లు వసూళ్లు రాబట్టినట్లు బాలీవుడ్ ఎనలిస్ట్ తరణ్ ఆదర్శ్ ట్వీట్ చేశారు. 'సెలవు రోజులు కాదు, ఫ్రాంఛైజ్ సినిమా కాదు, భారీ కామియో ఆర్టిస్ట్‌లు లేరు, అడల్ట్ సర్టిఫికెట్ చిత్రం, మూడు గంటలకుపైగా నిడివి, మరో సినిమాతో పోటీ అయినా మొదట రోజు కలెక్షన్లు అదరగొట్టింది. రణ్‌బీర్‌కి భారీ ఓపెనింగ్స్ చిత్రమిది' అని తరణ్ ఆదర్శ్ ట్వీట్‌లో పేర్కొన్నారు. ఈ ఏడాది విడుదలైన భారీ చిత్రాల్లో ఫస్ట్ డే కలెక్షన్ల పరంగా టాప్ 5 చిత్రాలు తీసుకుంటే షారుక్‌ఖాన్ జవాన్ 65.50 కోట్లు, పఠాన్ రూ.57 కోట్లు, యానిమల్ 54.75 కోట్లు, కేజీఎఫ్ 53.95 కోట్లు, వార్ 51.30 కోట్లు వసూళ్లు రాబట్టాయి. తాజాగా విడుదల యానిమల్ చిత్రం మూడో స్థానంలో ఉంది.

Printed,Published and Owned by GILAKARA SRIDHAR,Printed at M/S Kakatiya Printers,H.No.24-91/72,73,74 IDA,Uppal,Uppal Mandal,Medchal-Malkajgiri District, Telangana, Published at, H.No. 1-5-631/276,Ambedkar Colony, Old Alwal Village, Alwal Mandal, Medchal-Malkajgiri District,Telangana., Cell : 91548 42842, Editor: GILAKARA SRIDHAR RNI No. TELTEL/2016/71618., Email : maroudayam20@gmail.com